
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి 5 మెదక్
జిల్లాల వార్తలు
బుధవారం 21 ఫిబ్రవరి 2024



పాత నేరస్థులకు డీఎస్పీ కౌన్సెలింగ్

తూప్రాన్, ఫిబ్రవరి 20: పాతనేరస్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని తూప్రాన్ డీఎస్పీ సోమ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం తూప్రాన్ డీఎస్పీ కార్యాలయం వద్ద తూప్రాన్ సర్కిల్ పరిధిలోని పాతనేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇతర నేరాల్లో భాగస్వామ్యం కాకుండా ఉంటే పాత కేసులను తొలగించే ఏర్పాట్లు చేస్తామన్నారు. నేరాల్లో పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కౌన్సెలింగ్‌లో తూప్రాన్ సీఐ రెడ్డబోయిన కృష్ణ, ఎస్ఐలు శివానందం, కరుణాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నవతాగౌడ్ పాల్గొన్నారు.



ప్రమాదంలో ముక్కలైన ట్రాక్టర్

ట్రావెల్స్ బస్సు బీభత్సం

అతివేగంగా వచ్చి ఆటో, ట్రాక్టర్‌ను ఢీ.. నలుగురికి గాయాలు

మాసాయిపేట, ఫిబ్రవరి 20: మెదక్ జిల్లా మాసాయిపేట వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ఓ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకువచ్చి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను, ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతినగా, ట్రాక్టర్ రెండు ముక్కలైంది. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగలేదు కానీ, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ మాసాయిపేట మండల కేంద్రంలోని బంగారమ్మ ఆలయం వద్ద హైవేపై ట్రాక్టర్, ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టాడు. ప్రమాదంలో ట్రాక్టర్ రెండు ముక్కలవగా.. ఆటో ధ్వంసమయింది. ఆటో, ట్రాక్టర్‌లో ఉన్న శ్రీనివాస్, భిక్షపతి, ఆశోక్, నర్సమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు స్పందించి వారిని చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం అనంతరం ట్రావెల్స్ డ్రైవర్ పారిపోయాడు. హైవేపై సుమారు గంటసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ప్రమాదానికి కారణమైన బస్సు, బోల్తాపడిన ట్రాక్టర్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చేగుంట ఎస్సై బాలరాజు తెలిపారు.



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో



ప్రమాదానికి కారణమైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

నాయబ్.. నాయక్!



పేరుకే తహసీల్దార్లు.. పెత్తనమంతా నాయబ్ తహసీల్దార్లదే!

- రిజిస్ట్రేషన్లలో చేతివాటం
- అడిగినంత ఇవ్వకపోతే పని పక్కకే!

జహీరాబాద్/ఝరాసంగం, ఫిబ్రవరి 20: తహసీల్దార్ కార్యాలయాల్లో భూ రిజిస్ట్రేషన్లలో కొందరు నాయబ్ తహసీల్దార్ల హవా కొనసాగుతున్నది. తహసీల్దార్లు ఉన్నా.. రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో అన్ని తామే అన్నట్లుగా వ్యహరిస్తున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు ఒక్కో రేటును నిర్ణయించి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను తహసీల్దార్, నాయబ్ (డిప్యూటీ) తహసీల్దార్‌లు సమన్వయంతో చేపట్టాల్సి ఉంటుంది. కానీ, జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్లే భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపడుతున్నారు. రిజిస్ట్రేషన్ల తలనొప్పి తమకెందుకులే అన్నట్టుగా తహసీల్దార్‌లు వ్యవహరిస్తున్నారు.

ప్రతీ రిజిస్ట్రేషన్‌కో రేటు

భూముల రిజిస్ట్రేషన్లలో గిఫ్ట్‌డీడ్, ఫౌతీ, మార్టిగేజ్ (తనఖా) తదితర రకాలుంటాయి. నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మీసేవా కేంద్రాల ద్వారా ధరణి సిటిజన్ పోర్టల్‌లో ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుంటే తేదీని కేటాయిస్తారు. రిజిస్ట్రేషన్ కేటగిరీ ప్రకారం చార్జి చెల్లించాల్సి ఉంటుంది. కానీ, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ఒక్కో రిజిస్ట్రేషన్‌కు ఒక్కో రేటును నిర్ణయించి వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఏదో సాకు చూపుతూ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రతీ రిజిస్ట్రేషన్‌కు రూ. 3వేల నుంచి రూ.10వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇవే కాకుండా మిస్సింగ్ సర్వే నంబర్లు, డిజిటల్ సంతకం పెండింగ్ , పాసుబుక్‌లలో మార్పులకు అదనంగా వసూలు చేస్తున్నారు. అదేమంటే ఫైల్ కలెక్టర్ లాగిన్‌లో ఉందని.. పని చేయించాలంటే ఉన్నతాధికారులకు ఎంతోకొంత ఇవ్వాల్సి ఉంటుందని వసూళ్లకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కొందరు నాయబ్ తహసీల్దార్లే చక్రం తిప్పుతున్నారని ఆరోపిస్తున్నారు.

నత్తనడకన రిజిస్ట్రేషన్లు

డివిజన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నత్తనడకన కొనసాగుతున్నది. సర్వర్ సమస్య అధికారులకు ప్రత్యేక బాధ్యతలు తదితర కారణాలతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సజావుగా సాగడం లేదు. తహసీల్దార్ కార్యాలయాలయ అధికారులకు అదనంగా ఈ బాధ్యతలను అప్పగించడంతో ప్రజల సమస్యలు రెట్టింపయ్యాయి. అధికారులు కార్యాలయాలకు రాకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతున్నది.

ఫౌతీ కోసం ఏడాదిగా ఎదురుచూపులు



నా భార్య మృతి చెందడంతో ఆమె పేరిట ఉన్న రెండెకరాల భూమిని ఫౌతీ చేయాలని తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఉన్నతాధికారులకు కూడా విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇదిగో.. అదిగో.. అంటూ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ కాలయాపన చేస్తున్నారు.

-బాలప్ప, ఎల్గోయి (ఝరాసంగం)

75 రోజుల్లోనే సాగునీరిచ్చాం

- మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్, ఫిబ్రవరి 20: అధికారంలోకి వచ్చిన 75 రోజుల్లోనే రైతులకు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో మంగళవారం మంత్రి పర్యటించారు. కర్చల్ శివారులో బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. సింగితంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, చిమ్నాపూర్‌లో ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. యూసుఫ్‌పూర్, ధర్మాపూర్, నాగన్‌పల్లి, అల్లాపూర్, శంషోద్దీన్‌పూర్ తదితర గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. రాయికోడ్ మోడల్ స్కూల్ వద్ద సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, మోడల్‌స్కూల్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బొగ్గులంపల్లి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో 12 సంవత్సరాల క్రితం రూ.18 కోట్లతో బొగ్గులంపల్లి ఎత్తిపోతల పనులను ప్రారంభిస్తే తరువాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టును విస్మరించిందని విమర్శించారు. ఎత్తిపోతల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ఎత్తుకుపోవడంతో ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 75 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు పనులను పూర్తిచేయించి రైతుల పొలాలకు నీరు విడుదల చేశామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 6 గ్రామాల పరిధిలో 2,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని, 1254 మంది రైతులకు ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆరు గ్రామాల రైతులు కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రాజెక్టు నిర్వాహణ బాధ్యత చూసుకోవాలని సూచించారు. మిగిలిన గ్రామాలకు కూడా సాగు నీటిని అందజేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. బుదేరా నుంచి సీరూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జహీరాబాద్ ఆర్డీవో రాజు, జడ్పీటీసీ మల్లికార్జున్, ఎంపీపీ అధ్యక్షురాలు మమత అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌చారి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కేదారినాథ్, సతీష్‌కుమార్, శశికాంత్‌పాటిల్, మహంకాళి, హనుమాగౌడ్, జ్ఞానేశ్వర్, స్వామిదాస్, బాసిత్‌పటేల్, సతీష్‌కులకర్ణి, రాజుగౌడ్, ఎం.అంజనేయులు, అంబన్న, రఫీక్, రాజశేఖర్‌గౌడ్, సిరాజ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఎత్తిపోతల మోటార్ల స్విచ్ ఆన్ చేస్తున్న మంత్రి దామోదర్




బొగ్గులంపల్లి ఎత్తిపోతలను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

బడంపేట అటవీ ప్రాంతంలో మంటలు

100 ఎకరాలకు వ్యాప్తి

అధికారుల పర్యవేక్షణ లోపం వల్లేనని ఆరోపణలు

కోహీర్, ఫిబ్రవరి 20: సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేట అటవీ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. 100 ఎకరాలకు మంటలు వ్యాపించి పెద్ద సంఖ్యలో చెట్లు కాలిపోయాయి. స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా సాధ్యపడకపోవడంతో అటవీశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. రోడ్డు వెంట వెళ్లేవారు లేదా పశువుల కాపర్లు తాగేసిన చుట్ట, బీడీ, సిగరెట్లను ఆర్పేయకుండా పడేయడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు, స్థానికులు చెబుతున్నారు. బడంపేట అటవీ ప్రాంతంలో ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిసారి అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించడం లేదని పరిసర గ్రామాల ప్రజలు ఆరోపించారు. సంబంధిత జిల్లా యంత్రాంగం స్పందించి జహీరాబాద్ నియోజకవర్గ అటవీశాఖ అధికారుల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



తగలబడుతున్న అడవి



మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

'డీఎన్‌బీ' విద్యార్థులకు స్టైఫండ్ విడుదల

ఆరు నెలల బకాయిలు చెల్లించిన ప్రభుత్వం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 20: సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డిప్లొమేట్ నేషనల్ బోర్డు (డీఎన్‌బీ) కింద పీజీ వైద్య విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆరు నెలల స్టైఫండ్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఉపకార వేతనాలు అందకపోవడంపై డీఎన్‌బీ పీజీ విద్యార్థులు వారం రోజుల క్రితం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విషయంపై 'ఆంధ్ర జ్యోతి'లో ఈ నెల 17న 'పది నెలలుగా నో స్టైఫండ్' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురితం చేసిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు స్పందించి ఆరు నెలలకు సంబంధించిన బకాయిలను విడుదల చేశారు. మిగిలిన నాలుగు నెలల డబ్బులను వారంలో చెల్లిస్తామని అధికారులు తెలిపారు.

మెదక్ జిల్లా నుంచి శిక్షణకు 152 మంది కానిస్టేబుళ్లు

పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలి : ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 20: ఇటీవల నియామకపత్రాలు అందుకున్న కానిస్టేబుళ్లు పోలీస్ శిక్షణకు వెళ్లారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా నుంచి ఎంపికైన 152 మంది కానిస్టేబుళ్లు రిపోర్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డా. బాలస్వామి వారికి కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేవిధంగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలీస్ శిక్షణ నియమనిబంధనలు వారికి తెలియజేశారు. రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు 8వ బెటాలియన్ కొండాపూర్, పీసీసీ వరంగల్, సీటీసీ సైబరాబాద్‌లలో 9 నెలల పాటు శిక్షణ ఉంటుందని వివరించారు. శిక్షణ కాలంలో క్రమశిక్షణ పాటించాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీసీబీఆర్, సైబర్‌సెల్, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌చంద్రబోస్, రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు వెళ్తున్న కానిస్టేబుళ్లతో మెదక్ ఎస్పీ బాలస్వామి

A VI ANAND FANTASY From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అత్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	వర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
దుర్గ క.మం. - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రాజు సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR జేజేమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
భవయాంబ - ముక్తపాడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విజయ్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సప్న ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాజ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా

శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మిరాజ్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్నిగి
కూడలి సంగమేశ్వర - బీదర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ వెంకటేశ్వర - దేవదుర్గ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జిఎస్ఎమ్ - మదీనగూడ
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్	శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కైమాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INDIRA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్	వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు	సాయిపూజ 70ఎంఎం - సూరారం	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఎస్2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరామ - వరంగల్	మల్టీప్లెక్స్ - గద్వాల్	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	యాదగిరి ఎ/సి - గజ్వేల్	రామకృష్ణ ఎ/సి - తొర్రూర్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
ప్రతిమ - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	బాలాజీ 70 - సత్తుపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	సూర్య క.మం. - నెక్కొండ
శివ 70ఎంఎం - కరీంనగర్	విజయభాస్కర్ - భద్రాచలం	ఊర్వశి 70 - గోదావరిఖని	స్వర్ణ క.మం - జనగాం	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	సీతారామ - సంగారెడ్డి
తిరుమల ఎ/సి - నల్గొండ	శాంతి 70 ఎ/సి - పాల్వంచ	సాయిబాబా 70 - షాద్‌నగర్	కాకతీయ 70 - పరకాల	ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి	ఆనంద్ 70 - దేవరుద్ర
శ్రీనివాస - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 - మహబూబాబాద్	లక్ష్మి 70ఎంఎం - తాండూర్	నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల	రాఘవేంద్ర 70 - జన్నారం	పూర్ణిమ - రాయచూర్
నటరాజ్ 70 - ఆదిలాబాద్	సితారపటాస్ - ఆసిఫాబాద్	మహేశ్వరి - జహీరాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల	వెంకటరమణ - సింపూర్‌కాగజ్‌నగర్	విక్టరీ 70 - మిర్యాలగూడ
మిరాజ్ 70 - రాయచూర్	సీతారామ 70 - ఇల్లందు	మహేశ్వరి - సదాశివపేట	వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి	కమల 70ఎంఎం - బైంస	వసుంధర 70 - భువనగిరి
అశోక 70 - హన్మకొండ	వెంకటేశ్వర - వలిగొండ	శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట	శివసాయి 70 ఎ/సి - ఐజా	మహానంద్ - లక్సెట్టిపేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో
		సీతారామ - మణుగూరు			

SRI VIJAYA FILMS


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

మెదక్ పార్లమెంట్‌లో రఘునందన్ ప్రచారం షురూ



సంగారెడ్డిలో కనిపించిన బీజేపీ ప్రచార రథం

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక కోసం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు తలమునకలై ఉన్నాయి. బీజేపీ మాత్రం ఒక అడుగు ముందుకేసి విజయ సంకల్పయాత్ర పేరిట రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో ప్రచార రథాలను ప్రారంభించింది. ఇదే సమయంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీకి చెందిన దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు పార్టీ సాధించిన విజయ పథకాలతో పాటు ప్రత్యేకంగా తయారు చేయించిన రథాలతో ప్రచారం షురూ చేశారు. అభ్యర్థిగా ఆయనకు పార్టీ ఏమైనా సంకేతాలు ఇచ్చిందో ఏమోగాని 'మన మెదక్-మన రఘున్న' అన్న ఉప శీర్షికతో ప్రచార రథాలు మంగళవారం సంగారెడ్డిలో కనిపించడం ఆ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశం చేశాయి.

-(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)



వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



కన్నెపల్లి నుంచి జంపన్నను గద్దెపైకి తీసుకొచ్చి ప్రతిష్ఠిస్తున్న వడ్డెలు



మేడారం దారిలో వాహనాల బారులు..

జన జాతరకు వేళాయె..

వరంగల్, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడారం జనారణ్యం అవుతోంది. వనదేవతల ఆగమనానికి వేళవుతుండటంతో భక్తులతో మేడారం పోటెత్తుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అద్భుత క్షణాలు బుధవారం సాక్షాత్కరించనున్నాయి. తొలిరోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో మేడారం జనగుడారమవుతోంది. ఎడ్లబండ్లు, కాలి నడకన, కార్లు, ఆటోలు, జీపులు, బస్సుల్లో భక్తు లు మేడారం చేరుకుంటున్నారు.



మంగపేట మండలం కమలాపురం నుంచి ఎడ్లబండ్లపై జాతర కొస్తున్న భక్తులు

ప్లాస్టిక్ నియంత్రణ ప్రకటనలకే పరిమితం

- బల్దియాలో విచ్చలవిడిగా వినియోగం
- పురపాలక శాఖ ఆదేశాలు బేఖాతర్

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 20: పట్టణాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కేవలం ప్రకటనలకే పరిమితమైంది. ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పురపాలక శాఖ ఇచ్చిన ఆదేశాలను ఆశాఖ అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. 2022 జూలై 1 నుంచి ప్లాస్టిక్ వినియోగంపై కొత్త నిబంధనలు వచ్చినప్పటికీ, పట్టణాల్లో అమలు జరగడం లేదు. మునిసిపల్ అధికారులు వ్యాపార, వాణిజ్య కేంద్రాలపై దాడులు చేస్తూ నామమాత్రపు జరిమానాలు వేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలొస్తున్నాయి.

నామమాత్రంగా తనిఖీలు

సంగారెడ్డి జిల్లా ఆయా పట్టణాల్లోని దుకాణాలు, వ్యాపార కేంద్రాలు, స్వీట్ షాపులు ప్లాస్టిక్ కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నాయి. వీటిని అదుపు చేయడంలో పురపాలకశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు-జోగిపేట, సదాశివపేట, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ బల్దియాల పరిధిలో ఎక్కువగా పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్నారు. అధికారులు మాత్రం అప్పుడప్పుడూ చిన్నచిన్న దుకాణాలపై దాడులుచేసి, జరిమానాలు విధిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. పాలిథిన్‌ను విక్రయించే పెద్ద దుకాణాల వైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2022 జూలై 1 నుంచి నిషేధిత పాలిథిన్ వస్తువుల జాబితాను పురపాలక శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో సెప్టెంబరు నుంచి 75 మైక్రాన్లు, డిసెంబరు 31 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్నవాటిపై నిషేధం విధించారు.



జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో రోడ్డు పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు

పురపాలికల్లో రోజువారీగా పాలిథిన్ వినియోగం

సంగారెడ్డి జిల్లాలోని ఆయా మునిసిపాలిటీల్లో పాలిథిన్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతున్నది. సంగారెడ్డి గ్రేడ్ వన్ మునిసిపాలిటీ పరిధిలో రోజుకు సరాసరిగా 18 టన్నులు, జహీరాబాద్‌లో 10 టన్నులు, సదాశివపేటలో 16 టన్నులు, అందోలు-జోగిపేటలో 5 టన్నులు, నారాయణఖేడ్‌లో 4 టన్నులు, అమీన్‌పూర్‌లో 14 టన్నులు, తెల్లాపూర్‌లో 6 టన్నులు, బొల్లారంలో 7 టన్నుల పాలిథీన్‌ను వినియోగిస్తున్నట్లు అధికారులు అంచనా వేశారు. పట్టణాల్లో పాలిథిన్ నిషేధంపై పురపాలక శాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలున్నాయి.

ప్రత్యేక అధికారిని నియమించినా..

ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రతీ మునిసిపాలిటీలో ప్రత్యేకంగా పర్యావరణ ఇంజనీర్‌ను నియమించారు. వీరు పాలిథిన్ కవర్లను వినియోగించవద్దంటూ ప్రజలకు అవగాహన కల్పించాలి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పట్టణాల్లో, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఉన్నాయి. పాలిథిన్ కవర్లు వాడకుండా ఉండేందుకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి జ్యూట్, వస్త్రం బస్తాలను చేసేలా శిక్షణ ఇస్తే, ఉపాధితోపాటు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. సంగారెడ్డిలో దీనిపై ప్రయత్నాలు చేసినప్పటికీ, నిర్లక్ష్యం కారణంగా అమలుకు నోచుకోవడం లేదు. మునిసిపల్ అధికారులు ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టి సారించి, పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రేమించడం లేదని యువకుడి ఆత్మహత్య

తూప్రాన్, ఫిబ్రవరి 20: అమ్మాయి ప్రేమించడం లేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్‌లో చోటు చేసుకున్నది. ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన ముస్తాకిమ్ కూలీ పనులు చేసేందుకు రెండేళ్ల క్రితం తూప్రాన్‌కు వచ్చి దుర్గం వాడకట్టులో ఉంటున్నాడు. ఏడాది క్రితం ముస్తాకిమ్ బావమరిది ముస్తాక్విన్(18) తూప్రాన్‌కు వచ్చాడు. ఇక్కడే పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ముస్తాక్విన్ ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. కానీ ఆ అమ్మాయి ప్రేమించడం లేదని బావతో చెబుతూ బాధపడేవాడు. మంగళవారం మధ్యాహ్నం భోజనం చేసేందుకు ముస్తాకిమ్, ముస్తాక్విన్, వారితోపాటు ఉండే గాజి అద్దె ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ముస్తాక్విన్ బాత్‌రూంకు వెళ్లి వస్తానంటూ చెప్పి చాలా సమయం వరకు రాలేదు. వెళ్లి చూడగా ప్లాస్టిక్ వైరుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. గడియను తొలగించి బయటకు తీశారు. బావ ముస్తాకిమ్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ వివరించారు.

కోర్పోలులో కేంద్ర వ్యవసాయాధికారుల బృందం పర్యటన

- సాగు గణాంకాలపై క్షేత్రస్థాయి పరిశీలన

పుల్‌కల్, ఫిబ్రవరి 20: చౌటకూర్ మండలం కోర్పోలు గ్రామంలో కేంద్ర వ్యవసాయాధికారుల బృందం సభ్యులు మంగళవారం పర్యటించారు. ఆర్థిక శాస్త్రం, గణాంకాలు, మూల్యాంకన విభాగం, వ్యవసాయ సహకారశాఖ, రైతుల సంక్షేమ వ్యవసాయం, రైతుల మంత్రిత్వశాఖ కృషి భవన్ న్యూఢిల్లీ అసిస్టెంట్ ఎకనామిక్ అడ్వైజర్ ఆర్‌కే.తప్లియాల్ నేతృత్వంలోని అధికారుల బృందం పర్యటించింది. ఖరీఫ్ సీజన్ మొదలుకుని.. ప్రస్తుతం యాసంగి సీజన్ వరకు పత్తి, వరి తదితర పంటల సాగుకు ఏ మేరకు పెట్టుబడులు అవుతున్నాయో క్షేత్రస్థాయిలో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగానే అధికారుల బృందం సభ్యులు గ్రామంలోని పుట్టి వీరయ్య, నారాయణ, ఆర్.లోహిత్‌రెడ్డిలతో పాటు మరికొంతమంది రైతులను కలుసుకుని వారి అనుభవాలను తెలుసుకున్నారు. రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, వారి మనోగతాలు, పంటల సాగు ఖర్చు లెక్కల వివరాలను కేంద్ర గణాంక శాఖ ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నది. ట్రాక్టర్‌తో దుక్కి దున్నడంతో ప్రారంభమయ్యే వ్యయం ఏ విధంగా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. కలుపు తీయడానికి అవసరమయ్యే కూలీల ధరలు ఏ ఏటికాయేడు అమాంతం పెరిగిపోతున్నాయంటూ రైతులు తమ గోడును అధికారుల బృందానికి వినిపించారు. వరి సాగుకు నీరు పారించే సమయంలో ఎక్కువ గంటలు పారిస్తున్నట్లుగా అధికారుల పరిశీలనలో వెల్లడైనట్లుగా గుర్తించారు. పంటల సాగుకు రైతులు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించి, సలహాలు తీసుకోవాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అదనపు ఆర్థిక సలహాదారుల ప్రొఫెసర్ శ్రీచేతన్ జయంత్, వ్యవసాయ ఆర్థికశాఖ సీపీఎస్ డైరెక్టర్ డాక్టర్ సుహాసిని, క్షేత్రస్థాయి అధికారి డి.శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ స్టాటిస్టీషియన్ టీఎం దినేష్, ఏఆర్‌వో రాంచరణ్ తేజ్, ఏఆర్‌వోలు సుమన్, గాయత్రి, ఏఈవో వి.లక్ష్మణ్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ చందాపురం ముకుందంముదిరాజ్ పాల్గొన్నారు.



కోర్పోలులో వరి పంటను పరిశీలిస్తున్న కేంద్ర వ్యవసాయశాఖ అధికారులు

కృత్రిమ మేథదే భవిత

- జనరేటివ్ ఏఐ వర్క్‌షాప్‌లో నెక్స్ట్‌వేవ్ గ్రోత్ మేనేజర్ ప్రశాంత్

పటాన్‌చెరు రూరల్, ఫిబ్రవరి 20: భవిష్యత్తు సాంకేతికతలో కృత్రిమ మేధ (ఏఐ) కీలక భూమిక పోషించబోతోందని, విద్యార్థి దశ నుంచే దానిపై పట్టు సాధించాలని నెక్స్ట్ వేవ్ గ్రోత్ మేనేజర్ ప్రశాంత్ ఏఆర్ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కోగాన్ (సాంకేతిక మెళకువలను ప్రోత్సహించే విద్యార్థి విభాగం) మంగళవారం నిర్వహించిన ఒక రోజు 'జనరేటివ్ ఏఐ వర్క్‌షాప్'లో ఆయన ప్రధాన వక్త, శిక్షకుడిగా పాల్గొన్నారు. గీతమ్‌లోని స్టూడెంట్ లెఫ్ట్ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఏఐఈఎస్ఈసీల సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యశాలలో వివిధ రంగాల్లో కృత్రిమ మేధ సాధనాలు, వాటి వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రయత్నించారు. ఏఐ టూల్స్ ఆచరణాత్మక అభ్యాసం, చాటీపీటీ వంటి వాటిపై ఆయన గీతం విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించారు. వేగవంతమైన వృద్ధి, మంచి సామర్థ్యాన్ని సమకూర్చుకోవడం కోసం కృత్రిమ మేధ సాధనాల వినియోగంపై విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే పట్టు సాధించాలని సూచించారు. చాటీపీటీ, సూపర్ చార్జ్ కంటెంట్ క్రియేటర్, పర్‌ప్లెక్సిటీ ఏఐ, డాల్ ఈ2, డ్రీమ్ వార్ప్, రన్వే ఎంఎల్, సోరా, క్లిప్ చాంప్ వంటి పలు రకాల కృత్రిమ మేధ సాధనాలను విద్యార్థులకు ప్రశాంత్ పరిచయం చేశారు. అలాగే ఫ్రేమర్, హోస్టింగర్ వంటి ఏఐ సాధనాల గురించి వరించారు. ఈ కార్యశాలలో విద్యార్థులు కృత్రిమ మేధ సాంకేతికత, భవిష్యత్తు, వివిధ పరిశ్రమలలో దాని వినియోగం వంటి అంశాలపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. వాటిపై అవగాహన, ఉత్సుకతలను పెంపొందించడానికి ప్రశాంత్ కొన్ని వీడియోలు చూపుతూ, వాటిపై లోతుగా ఆలోచించి, ప్రశ్నలు అడిగేలా విద్యార్థులను ప్రోత్సహించారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రశాంత్

ట్రాక్టర్‌ను ఢీకొని మెడికల్ జూనియర్ అసిస్టెంట్ మృతి



సుజిత్(ఫైల్)

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 20: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని మెడికల్ జూనియర్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానిక అజయ్‌నగర్ కాలనీకి చెందిన కొడిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి బైక్‌పై వెళ్తూ, పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. వెంటనే 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి కవితారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

బీజేపీతో పొత్తు అంటూ బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం



ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రఘునందన్‌రావు

నర్సాపూర్, ఫిబ్రవరి 20: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తిన్న బీఆర్ఎస్‌కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెబుతారని, ఆ పార్టీ నుంచి నాయకులు చేజారకుండా ఉండేందుకు బీజేపీతో పొత్తు అంటూ ఆ పార్టీ వారే తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రఘునందన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో మెదక్ జిల్లా బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి త్వరలో జిల్లాలో పర్యటించనున్న విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డానే స్వయంగా బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేసినా.. బీఆర్ఎస్ అనుకూల మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. ప్రజలు ఈ తప్పుడు ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దన్నారు. మూడోసారి కూడా కేంద్రంలో మోదీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

విఠలేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



ఆశ్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 20: మాఘ ఏకాదశిని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి మంగళవారం మహారాష్ట్రలోని పండరిపూర్ విఠలేశ్వర, రుక్మిణి దేవాలయాన్ని దర్శించుకున్నారు. పండరిపూర్‌లోని కరణ్‌గజేంద్ర భారతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కరణ్‌గజేంద్ర భారతితో కలిసి నారాయణఖేడ్ ప్రాంతం నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం, డీసీసీబీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్రనాయకుడు జైపాల్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రామాయంపేట, ఫిబ్రవరి 20: ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీగా వెళ్లి, సుమారు 20 నిమిషాల పాటు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కొత్త ప్రభుత్వం కూడా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందన్నారు. స్కాలర్‌షిప్స్ తీసుకోవటం విద్యార్థుల హక్కని, భిక్షం అడగటం లేదని ఏబీవీపీ రాష్ట్ర సభ్యుడు ప్రశాంత్ అన్నారు.

పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

వట్‌పల్లి, ఫిబ్రవరి 20: బజరందళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం వట్‌పల్లి చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు పుల్కల్ మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినిపై ప్రధానోపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని నిరసిస్తూ వారు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రధానోపాధ్యాయుడే ఇలాంటి నీచమైన చర్యకు దిగడం అమానవీయమన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు అ ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. జిల్లా విద్యార్థి ప్రముఖ్ అరవింద్, బజరంగ్‌దల్ అధ్యక్షుడు ప్రశాంత్, గోరక్షక్ వంశీ రెడ్డి, బజరంగ్ దళ్ మండల కో కన్వీనర్ వీరేశం, మండల సత్సంగ్ ప్రముఖ ఆంజనేయులు, తదితరలు పాల్గొన్నారు.



రామాయంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు



వట్‌పల్లిలో రోడ్డుపై బైఠాయించిన బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ సభ్యులు

మంజీరా నదిలో మునిగి వ్యక్తి మృతి



ప్రభాకర్ మృతదేహం

పాపన్నపేట, ఫిబ్రవరి 20: మంజీర నదిలో నీటి మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం శివారులోని మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం.. రాంతీర్థానికి చెందిన కట్ల ప్రభాకర్(25) హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 15న ప్రభాకర్ పాపన్నపేట మండల పరిధిలోని నామాపూర్‌లో ఉంటున్న తన సోదరి ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. ఈ నెల 19న సాయంత్రం చేపలు పట్టడానికి రామతీర్థం శివారులోని మంజీరా నది వద్దకు వెళ్లాడు. చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. అప్పటికే రాత్రి కావడంతో గాలించలేదు. మంగళవారం ఉదయం గుజఈతగాళ్లతో నదిలో గాలించి మృతదేహన్ని వెలికితీశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని భార్య సంతోషి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఇంటి తాళాలు పగులగొట్టి..

బీరువాలో దాచిన రూ.5లక్షల 30 వేలు చోరీ

రామాయంపేట, ఫిబ్రవరి 20: ఇంటి తాళాలు పగులగొట్టి.. బీరువాలో దాచిన రూ.5లక్షల 30 వేలు చోరీ చేసిన సంఘటన రామాయంపేట పట్టణంలోని కిసాన్ ఎన్‌క్లేవ్‌లో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇదే కాలనీకి చెందిన గంధం చంద్రయ్య తన ఇంట్లోని బీరువాలో రూ.5లక్షల 30 వేలు ఉంచి, ఇంటికి తాళం వేసి ఓ శుభకార్యానికి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లారు. ఇది గమనించిన దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని నగదును ఎత్తుకెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో చంద్రయ్య తన ఇంటికి రావటంతో అసలు విషయం బయటపడింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ వెంకటేశ్ ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

విద్యుదాఘాతంతో పల్లె ప్రకృతి వనం దగ్ధం

కల్హేర్, ఫిబ్రవరి 20: నిజాంపేట మండల పరిధిలోని కల్వోనికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. తండా శివారులో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం సోమవారం దగ్ధం కాగా, గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతోనే పల్లె ప్రకృతి వనం దగ్ధం అయినట్లు పంచాయతీ కార్యదర్శి కల్హేర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్హేర్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించగా, పల్లె ప్రకృతి వనం మీదుగా ఉన్న విద్యుత్ తీగలు షార్టు సర్క్యూట్ అయినట్లు గుర్తించారు. దీని కారణంగానే పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు దగ్ధం అయ్యాయని, ఎవరూ నిప్పు పెట్టలేదని ఆయన తెలిపారు.

24న నర్సాపూర్‌కు విజయసంకల్ప యాత్ర

నర్సాపూర్, ఫిబ్రవరి 20: బీజేపీ విజయ సంకల్పయాత్ర ఈ నెల 24న నర్సాపూర్ నియోజకవర్గంలోకి ప్రవేశించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు తెలిపారు. నర్సాపూర్‌లో మంగళవారం నిర్వహించిన మెదక్ జిల్లా బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24న హత్నూర మండలం గుండ్లమాచనూర్‌లో ప్రవేశిస్తుందన్నారు. నర్సాపూర్‌లో 25న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్‌లో బీజేపీ గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మురళీధర్‌యాదవ్, లక్ష్మీనారాయణ, ప్రణీత, ఆకుల రాజయ్య, గురువారెడ్డి, నందారెడ్డి, సంగమేశ్వర్, విజయ్, కౌన్సిలర్లు రాజేందర్, సురేష్, బుచ్చేస్‌యాదవ్, యాదగిరి, మాజీ సర్పంచ్ రమణరావుతో పాటు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

నాగటి చెరువును పరిశీలించిన తహసీల్దార్

హత్నూర, ఫిబ్రవరి 20: హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ శివారులో గల నాగటి చెరువు శిఖం భూమిని తహసీల్దార్ ఫర్హీన్ షేక్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాగటి చెరువుకు సమీపంలోని వ్యవసాయ భూమిలో ఫామ్ ల్యాండ్ తీరుతో ప్లాట్ల దందా కొనసాగుతున్నది. అయితే రియల్ ఎస్టేట్ సంస్థ నాగటి చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో తహసీల్దార్ ఆ ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేశారు. పూర్తి విచారణ అనంతరం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ స్పష్టం చేశారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద టెండర్లు



ఆలయం వద్ద టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

కౌడిపల్లి, ఫిబ్రవరి 20: తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, దేవాదయ శాఖ జూనియర్ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్ అధ్వర్యంలో పలు దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. నాలుగు కిరాణా షాపులకు, కొబ్బరికాయలు అమ్మె షాపు, వాహన పార్కింగ్‌కు రూపాయలు 52,60,000 ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఈవో మాట్లడుతూ.. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏడుపాయల దేవాలయం జూనియర్ అసిస్టెంట్ వెంకటొరెడ్డి, శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ సాయగౌడ్, దేవాలయ మాజీ చైర్మన్లు గోపాల్‌రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

చేగుంట, ఫిబ్రవరి 20: బీడీ కార్మికులందరికీ పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలని హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు ఈదరి మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం చేగుంట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. పెరిగిన కరువు భత్యంతో రాష్ట్రంలోని ఏడున్నర లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో హిందూ మజ్దూర్ సభ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈదరి మల్లేషం, ఉపాధ్యక్షుడు మధు, కార్యదర్శి ఈదరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న జాతర

రామాయంపేట, ఫిబ్రవరి 20: పట్టణంలోని కామారెడ్డి దారిలో కొండ, గుట్టల మధ్య వెలసిన మల్లన్న ఉత్సవాలు అట్టహాసంగా సాగాయి. సోమ, మంగళ వారాల్లో యాదవులు ఆరాధ్య దైవమైన మల్లన్నను కొలుస్తూ, ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. రెండ్రోజుల పాటు కొనసాగిన ఉత్సవాలలో భక్తులు పోటెత్తారు. మంగళవారం సాయంత్రం మహిళలు బోనాల పండుగ ఘనంగా చేపట్టారు. ఉత్సవ వేడుకల్లో భాగంగా మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఈ మధ్యాహ్నం హాజరై మొక్కులు చెల్లించారు. అంతేగాక స్థానిక కాంగ్రెస్ నాయకులు సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ తదితర ప్రముఖులు మల్లన్నను దర్శించుకున్నారు.

జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

● అడిషనల్ డీఆర్డీవో సూర్యారావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సూర్యారావు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 20: మహిళలు లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని అడిషనల్ డీఆర్డీవో సూర్యారావు అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో పెద్దశంకరంపేట, రేగోడు, మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు ఇచ్చిన లఖపతి దీదీ శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా పని చేయాలని, వ్యవసాయంతో పాటు వాటి అనుబంధంగా గొర్రెల, మేకల పెంపకం కోళ్ల, పశువుల పెంపకం ద్వారా అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు తీసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. చిన్న చిన్నవ్యాపారాల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని, తద్వారా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. బ్యాంకుల లింకేజీ, స్త్రీనిధి, లపై అవగాహన చేసి 100 శాతం రికవరీ సాధించేలా పని చేయాలన్నారు.. కార్యక్రమంలో డీపీఎం మోహన్, ఏపీఎంలు గోపాల్, రుక్మిణి, సంగీత, సీసీలు నిరంజన్, యేహాన్, రాములు, కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

రైతులు మేలురకం విత్తనాలను ఎంచుకోవాలి

● క్షేత్రదినోత్సవంలో ఏరువాక శాస్త్రవేత్తలు



రంజోల్‌లో శనగపంటను పరిశీలిస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

జహీరాబాద్, ఫిబ్రవరి 20: రైతులు పంట పొలాల్లో నాటేందుకు మేలురకం విత్తనాలను ఎంచుకోవాలని, అలా అయితేనే అధిక దిగుబడులు వచ్చే ఆస్కారం ఉంటుందని ఏరువాక శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, డా.సరితలు పేర్కొన్నారు. మంగళవారం రంజోల్ గ్రామంలోని రాములు అనే రైతు శనగపంట పొలంలో క్షేత్రదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శనగపంటలో ఎక్కువ దిగుబడి రావాలంటే విత్తనం బాగుండాలన్నారు. ఎంజీబీ(నంద్యాల శనగ)452రకం శనగ విత్తనాన్ని రాములు సాగుచేశాడన్నారు. రైతులు ఈ రకం విత్తనం సాగుపై మొగ్గుచూపాలన్నారు. పంట చేతికొచ్చేవరకు అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రదీప్, రైతులు శేఖర్, రామక్రిష్ణ, పండరి, కిష్టన్న, శంకర్, జగన్, మల్లేశం, పండరి, తదితరులు పాల్గొన్నారు.

గో ఆధారిత వ్యవసాయంపై శిక్షణ

కౌడిపల్లి, ఫిబ్రవరి 20: గో ఆధారిత వ్యవసాయంపై కేవికే (కృషి విజ్ఞాన జ్యోతి కేంద్రం)లో రెండు రోజులు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తునికిలోని కేవీకేలో మంగళవారం గో సేవక్ ప్రముఖ్‌లు రఘువన్, రామరావులుఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆవు పేడ, గో మూత్రం, పెరుగు, నెయ్యి, మజ్జిగతో తయారయ్యే జీవమృత జలం, ఘనమృతంతో పంటల సాగులో కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే సిబ్బంది డాక్టర్ ఎస్‌డీ నకర్, ఎస్ఎస్‌హెచ్ రవికుమార్, శ్రీనివాస్, ఉదయ్, ప్రదీప్ పాల్గొన్నారు.

'మాక్‌సొసైటీలో దుర్గంధానికి శాశ్వత పరిష్కారం చూపాలి'

రామచంద్రాపురం, ఫిబ్రవరి 20 మాక్‌సొసైటీ కాలనీలోని ఖాళీ స్థలంలో స్థానికులు చెత్తాచెదారం వేయడంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వస్తుందని, గతంలో జీహెచ్ఎంసీ, బెల్ ఉన్నతాధికారులు పరిశీలించి, రాంకీ సంస్థ చెత్తను తొలిగిస్తుందని కార్పొరేటర్ వి.సింధూ ఆదర్శరెడ్డి చెప్పారని, నిధులు లేక, చెత్త తొలగింపకపోవడంతో ఆ ప్రాంతం తిరిగి యథాస్థితికి వచ్చిందన్నారు. పారిశుధ్యానికి జీహెచ్ఎంసీ నిధులు కేటాయించాలని వారు కోరారు.

మహిళా దినోత్సవ వేడుకలకు రండి

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 20 : మార్చి 10వ తేదిన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రావాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను వీరశైవ లింగాయత్ సమాజం మహిళా విభాగం సభ్యులు ఆహ్వానించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం చింతా ప్రభాకర్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మహిళలు లేనిదే సృష్టి లేదన్నారు. వేడుకలకు తప్పకుండా హాజరై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20: చిన్నశంకరంపేట మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుక ఎల్లమ్మకు బోనాలు ఊరేగింపు నిర్వహించారు.

'విజయ్‌బాబు పై చర్యలు తీసుకోండి'

● అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్‌కు సీఐటీయూ వినతి

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 20: అక్రమాలకు పాల్పడిన సంగారెడ్డి మున్సిపల్ అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబుపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. జీతాలు అడిగిన పాపానికి కార్మికులను విధుల్లో నుంచి తొలగించి, విజయ్‌బాబు డబ్బులు తీసుకుని వారి స్థానంలో కొత్త వారిని నియమించారని ఆరోపించారు. విధుల నుంచి కార్మికులను తొలగించడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విజయ్‌బాబుపై చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు మనీ, పద్మమ్మ, నరసమ్మ, రేఖ, రాజు తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యే అంతిమ మార్గం కాదు

● తారా కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 20: సమస్య పరిష్కారానికి ఆత్మహత్యలు అంతిమ మార్గం కాదని తారా కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ అన్నారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్, అర్థశాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఆత్మహత్యల నిరోధన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర సాధన కోసం ఆత్మహత్య చేసుకోవడం తనకు బాధకలిగించిందన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతీ సమస్యను ధైర్యంగా ఎదుర్కొవాలని, ఆత్మహత్యలే అంతిమ పరిష్కారం కాదని హితవు పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజయ, జగదీశ్వర్, సిద్ధులు, అభిజిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై డీపీవోకు ఫిర్యాదు

హత్నూర, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని బోర్పట్ల గ్రామంలో పారిశుధ్య పనులు చేయించడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ, బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి కమలాకర్ డీపీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోకి వెళ్లే ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పలుమార్లు గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయినా.. లెక్కచేయడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి విధి నిర్వహణలో అలసత్వ ప్రదర్శిస్తున్న గ్రామ కార్యదర్శిని తొలగించాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్లో వీడ్కోలు సమావేశం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చేగుంట, ఫిబ్రవరి 20: చేగుంట ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు, సీనియర్లకు వీడ్కోలు పలికారు. పాఠశాలలోని విద్యార్థులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గౌస్, ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, కళ్యాణి, సురేష్, వెంకటేశం, పూర్ణయ్య పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో జీవితాలు బుగ్గిపాలు

● విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు రమేష్



కొత్లాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విజ్ఞానదర్శిని సభ్యులు

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 20: మూఢనమ్మకాలతో జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు రమేష్ అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనపై సంగారెడ్డి మండలం కొత్లాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఇంత పరిజ్ఞానం పెరిగినా, ఇంకా మూఢనమ్మకాలు అలాగే ఉన్నాయన్నారు. ఏదైనా వ్యాధులు సంక్రమించినప్పుడు ఆసుపత్రులకు వెళ్లకుండా, నాటు వైద్యాన్ని ఆశ్రయించి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రమండలంపైకి మనం వెళ్లగలుగుతున్నా సమాజంలో ఇంకా మూఢనమ్మకాలను ప్రోత్సహించడం తగదన్నారు. అనంతరం విద్యార్థులను గాజు పెంకుల పై నడిపించడం, అరచేతిలో మంటలు తెప్పించడం లాంటివి చేసి మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎండీ. ఇక్బాల్, సైన్స్ ప్రచారకులు సోమశేఖర్, గైనీ, బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్, ప్రశాంతి, గీత, మాలిని, మొగులయ్య, తేజ, జగన్, మాహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



సూరారం హైస్కూల్లో స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20: చిన్నశంకరంపేట మండలంలోని చందంపేట, సూరారం హైస్కూల్లో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య మట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్ చారి, శ్రీనివాస్, సురేఖ, వెంకయ్య, కృష్ణమూర్తి, నర్సింహ్మారెడ్డి, జయశ్రీ, మహ్మద్, వినోద్ పాల్గొన్నారు.

బిజిలీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో

శివ్వంపేట, ఫిబ్రవరి 20: మండలంలోని బిజ్లీపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపాలన నిర్వహించారు. స్వయంపాలనలో డీఈవోగా వైష్ణవి, ఎంఈవోగా అక్షిత, క్లస్టర్ హెచ్ఎంగా పౌర్ణమి, హెచ్ఎంగా నవ్యశ్రీ, సీఆర్‌పీగా అకిల్, ఉపాధ్యాయులుగా సంజన, కావ్య, దీక్షిత, విశాల్, కావ్య, అసిఫ్ తదితరులు వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపారు.

కొడకంచిలో రథోత్సవం

జిన్నారం, ఫిబ్రవరి 20: కొడకంచి ఆదినారాయణస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీదేవి భూదేవి సమేతంగా ఆదినారాయణస్వామి రథోత్సవాన్ని పురోహితులు, భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన ద్వారం నుంచి గ్రామ ప్రధాన వీధిలో నిర్వహించిన రథోత్సవంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఖేలో భారత్ క్రీడలు ముగింపు

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 20: ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడలు ముగిశాయి. సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సన్‌రైజ్ ఆస్పత్రి ఎండీ డా.స్వామిగౌడ్, ఏబీవీపీ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి లవ‌న్‌కుమార్‌లు హాజరయ్యారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమేనని అన్నారు. నేతాజీ, స్వామి వివేకానందను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గెలుపొందిన వారికి ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రముఖ్ మాధవరెడ్డి, కన్వీనర్ ఆకాశ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు భారతి, అనూష, పూజ, తానాజి, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ అడుగుజాడల్లో నడవాలి


● ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొప్పుల రవి



గుమ్మడిదలలో శివాజీ జయంతిలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొప్పుల రవి, నాయకులు

గుమ్మడిదల, ఫిబ్రవరి 20: నేటి యువత శివాజీ అడుగుజాడల్లో ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొప్పుల రవి పిలుపునిచ్చారు ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని గుమ్మడిదల మండల కేంద్రంలో శోభాయాత్రను హిందూ పరివార్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామ వీధుల్లో శివాజీ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు బల్‌రెడ్డి, మైత్రిఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌కుమార్, నాయకులు సత్యనారాయణ, సూర్యనారాయణ, రవికాంత్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఏడాదికే రోడ్డుపై పగుళ్లు



బీదర్ రోడ్డుపై పగుళ్లు

జహీరాబాద్, ఫిబ్రవరి 20: జహీరాబాద్ నుంచి బీదర్‌కు 35 కిలోమీటర్ల దూరం ఉండగా.. 10 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో గతేడాది రూ.3కోట్లతో మరమ్మతులు చేశారు. ప్రస్తుతం ఆ రోడ్డుపై అక్కడక్కడ సుమారు అరకిలోమీటరు మేర పగుళ్లు ఏర్పడ్డాయి. అలాగే ఇటీవలే పస్తాపూర్ నుంచి క్రిష్టాపూర్ శివారు వరకు రూ.1.12కోట్లతో రెండు కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు చేశారు. ఈ రోడ్డుపై కూడా పగుళ్లు ఏర్పాడ్డాయి. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా సైడ్‌బర్మ్‌ల వద్ద సేడే మట్టితో లెవలింగ్ చేయడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా రోడ్డు పనుల్లో నాణ్యతను పాటించకపోతే చర్యలు తీసకుంటామని ఆర్అండ్‌బీ డీఈఈ నర్సింహులు హెచ్చరించారు.

శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు

● డీఈవో వెంకటేశ్వర్లు



విజేతలతో డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 20: శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్(ఎఫ్‌పీఎస్‌టీ), తెలంగాణ బయోలాజిక్ సైన్స్ ఫోరమ్(టీబీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్-2024ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. సైన్స్ టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, సంగారెడ్డి ఎంఈవో వెంకటనర్సింహులు గౌడ్, ఎఫ్‌పీఎస్‌టి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మురళీధర్, టీబీఎస్ఎఫ్ అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సభ్యులు రాజు నాయక్, నరేందర్, సిద్ధేశ్, విఠల్‌నాయక్, రాములు, రమేశ్, గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.